# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 28 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 2




### మరణించిన అమరవీరులకు శాంతి చేకూరాలని

## కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ

**బాల్కొండ ఆర్ సి ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలంలో పట్టణంలో జమ్మూ కాశ్మీర్లోని పహల్గాములో పర్యటకులపై పాకిస్తాన్ తీవ్రవాదులు జరిపిన కాల్పుల్లో 26 మంది పౌరులు మరణించారు. అమరవీరులకు శాంతి చేకూరాలని ఈరోజు బాల్కొండ మండల కాంగ్రెసు పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పాత బస్టాండ్ నుండి వెన్నెల్ బి ఎక్స్ రోడ్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించి, రెండు నిమిషాలుమౌనం పాటించడం జరిగింది. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గున్నాల వెంకటేష్ గౌడ్,పట్టణ శాఖ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, వేల్పూర్ మార్కెట్ వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఇమ్రాన్ ఖాన్, కిషన్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు తౌట్ అరవింద్ మైనార్టీ విభాగం మండల అధ్యక్షుడు షేక్ జావిద్,జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్యాల శ్రీనివాస్,మహమ్మద్ యూనిస్,కుందారపు శ్రీనివాస్, పుప్పాల విద్యాసాగర్,షేక్ వాహబ్, కొల్లాయి నవీన్ కుమార్,కోలా ప్రవీణ్ గౌడ్, మొహమ్మద్ అన్వర్,చాట్ల ప్రవీణ్,ధోన్పాల్ సాయన్న, బేగరి పద్మారావు,మేక సతీష్ షేరు, సయ్యద్రియాజ్ అలీ, గడ్డం సన్నీ యాదవ్, మార పురుషోత్తం,పెసరి వివేక్, నల్లూరి హరికృష్ణ,నక్కల శ్రీనివాస్ గౌడ్, సయ్యద్ మజారుద్దీన్, తదితరులు నాయకులు పాల్గొన్నారు



## హైమాక్స్ పోల్స్ 18 లైట్లు విద్యుత్ వెలుగులలో గోనుగొప్పు

బాల్కొండ ఆర్ సి ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో గోనుగొప్పుల గ్రామంలోబాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సునీల్ రెడ్డి చెప్పగానే గోనుగొప్పుల గ్రామానికి మూడు హైమాక్స్ పోల్స్ 18 లైట్లు ఇవ్వడం జరిగింది. కాబట్టి మా గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమం లో డీసీసీ ప్రధాన కార్యదర్శి భోజగౌడ్, బాల్కొండ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సేపూర్ చరణ్ గౌడ్, బొర్రన్న, గంగాధర్, సుదర్శన్ గౌడ్, రెడ్డి,భూమేశ్వర్, స్వామి,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## యదేచ్ఛగా మామిడి చెట్ల నరికివేత

రుద్రూర్,(ప్రజాజ్యోతి): రుద్రూర్ మండలంలోని అంబం (ఆర్) గ్రామపంచాయతీ పరిధి లక్ష్మీపూర్ క్యాంప్ లో కలప వ్యాపారులు మామిడి చెట్లను యథేచ్చగా నరికి వేస్తూ ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. కలప (వృక్ష సంపద) ఇష్టారాజ్యంగా పట్టపగలే వాహనాలలో తరలిస్తున్నా సంబంధిత అటవీశాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాస్తవంగా చెట్లు నరికేటప్పుడు సంబంధిత రెవెన్యూ శాఖ అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి. ఒకవేళ కలప వ్యాపారులు కటింగ్ కోసం అనుమతులు తీసుకున్నప్పటికీ దానికి మించి చెట్లను నరికివేసే పరిస్థితి ఉంది. ఇటుక బట్టి వ్యాపారులతో కలప వ్యాపారులు సంబందాలు ఏర్పరచుకొని గుట్టుచప్పుడు కాకుండా రాత్రి, పగలు అనే తేడా లేకుండా కలపను ఇతర ప్రాంతాలకు ఇటుక బట్టీలకు తరలించి వేలల్లో, లక్షల్లో సంపాదిస్తున్నారు. వాస్తవంగా అటవీ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు అక్రమ కలప తరలింపు పై పర్యవేక్షణ ఉండాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ కలప తరలింపునకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.



### బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిన

## ఎల్లారెడ్డి గులాబీ సేన

ఎల్లారెడ్డి ఏప్రిల్-27(ప్రజా జ్యోతి) హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఎల్లారెడ్డి మండలం నుంచి భారీ సంఖ్యలో గులాబీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు తరలి వెళ్లారు. పార్టీ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు ఈ ప్రాంత పార్టీ మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్ పిలుపుమేరకు ప్రత్యేక బస్సులతో పాటు కార్లు ఇతర వాహనాలలో సుమారు 1000 మంది ఉద్యమ తరహాలో తరలివెళ్లినట్లు అపార్టీ మండల అధ్యక్షులు జలంధర్, పట్టణ అధ్యక్షులు ఆదిమూలం సతీష్ అన్నారు.



## రజతోత్సవ సభకు తరలి వెళ్లిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**బాల్కొండ ఆర్ సి ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల మండల అధ్యక్షుడు దొనకంటి నర్సయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ యువకులు నాయకులు వరంగల్ లో జరుగుతున్న బీఆర్ఎస్ పార్టీ రజ ఉత్సవ సభకు తరలి వెళ్లిన... ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చౌట్పల్లి రవి కోఆప్షన్ నెంబర్ మూవీస్ సొసైటీ చైర్మన్ శివ సారి నర్సయ్య, మాజీ వైస్ ఎంపీపీ చింతకింది బావాయి భూమేష్, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ అయూబ్, అన్ని వార్డ్ ల కౌన్సిలర్లు, రాజు నాయక్, కిషన్, సంజీవ్ మల్లెల శ్రీకాంత్ రాగుల అశోక్, గోపి, రతన్ రాజ్ , సంతోష్, సోహెల్, గణేష్, కార్మిక శాఖ అధ్యక్షుడు డిష్ గంగాధర్, గ్రామ శాఖ అధ్యక్షుడు గంగా గౌడ్, సుంకరి గాంధీ, భీమ్ రవీందర్, మాజీ సర్పంచ్ తోట శంకర్, అతిక్, మాజీ ఎంపీటీసీ తోట సాయి ప్రసన్న కుమార్, సూర్జిల్, సయ్యద్ ఇంతియాజ్, సాయిబాబా, మైపాల్, లాలా, నీలం సాధు, మల్లెల క్రాంతి అన్ని గ్రామాల బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు,కార్యకర్తలు నాయకులు యువకులు తరలి వెళ్లారు.




## భీంగల్ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

**బాల్కొండ ఆర్ సి ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా భీమ్గల్ మండలంలో జమ్మూ కాశ్మీర్ పహాల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన అమరుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఏసుక్రీస్తు నామమున అమరులకు ఆత్మశాంతి కలగాలని కోరుకుంటూ భీంగల్ మండల కేంద్రంలో కొవ్వత్తుల శాంతి ర్యాలి నిర్వహించి రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో భీంగల్ మండల్ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ రిక్క దేవదాస్ జనరల్ సెక్రెటరీ పాస్టర్ సుధాకర్ పాస్టర్ ప్రేమ్ కుమార్ పాస్టర్ జీవరత్నం పాస్టర్ సామ్యూల్ పాస్టర్ ఇసాక్ పాస్టర్ నెల్సన్ పాస్టర్ నోవా బ్రదర్ ఇమ్మానియేల్ బ్రదర్ దానియేలు బ్రదర్ పురుషోత్తం యవ్వనస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ సభకు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు

**రామారెడ్డి ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో టిఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి బిఆర్ఎస్ జండా ఆవిష్కరణ చేసి కెసిఆర్ సభకు బస్సులో బయలుదేరిన రామారెడ్డి బిఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పడిగల శ్రీనివాస్, కడెం బైరయ్య, ఎస్.కె ఎదుల్,భానురి నర్సారెడ్డి, లేగల మైపాల్, పటేన్ల రాజిరెడ్డి,చిచ, పోతునురి ప్రసాద్, సుధాకర్ పటేల్, రాజేందర్ గౌడ్, జంగం లింగం, హనుమాల రాజయ్య, కడెం శ్రీకాంత్, రుద్రబోయిన పెంటయ్య, సిద్ధ రాములు, తదితరులు సీనియర్ నాయకులు సభా ప్రాంగణానికి బయలుదేయడం జరిగింది.

### 26 ఏళ్ల అపూర్వ కలయిక..

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్27(ప్రజాజ్యోతి):** 26 సంవత్సరాల క్రితం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాల్ పెట్ లో 1998–1999 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు.నాటి ఉపాధ్యాయులతో జ్యోతి ప్రజ్వాలన చేసి,అమరులైన ఉపాధ్యాయులకు,విద్యార్థుల ఆత్మశాంతికి మౌనం పాటించి నివాళులు అర్పించారు.ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్నవారు అందరూ హాజరై ఆదివారం పాఠశాల ఆవరణలో కలుసుకొని తమ జ్ఞాపకాలను నెమరువేసుకొని ఉత్సాహంగా,ఉల్లాసంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 26 సంవత్సరాల క్రితం చదువుకున్న మిత్రులను కలవడం చాలా సంతోషకరమని,ఈ పాఠశాలల్లో చదివి కొందరు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రైవేటు రంగాల్లో రాజకీయ రంగాల్లో రాణిస్తున్నామని



అన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విలువలతో కూడిన జీవన విధానం అలువర్చుకోవాలని అన్నారు.రోజు రోజుకు మానవ విలువలు నశించి పోతున్నాయని, ఇది భవిష్యత్తుకు ప్రమాదకరమని అన్నారు. మనం సమాజాని ఏమైతే ఇస్తామో తిరిగి అదే పొందుతామని తెలిపారు.అనంతరం పూర్వ విద్యార్థులు వారి గురువులకు శాలువాలతో సత్కరించి,జ్ఞాపికలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన టింబర్ మార్కెట్ అసోసియేషన్ సభ్యులు

**కామారెడ్డి టౌన్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి న్యూస్:** కామారెడ్డి ఎమ్మెల్యేను ఆదివారం కామారెడ్డి జిల్లా సామిల్ అండ్ టింబర్ మార్కెట్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ని మర్యాదపూర్వకంగా కామారెడ్డి జిల్లా సామిల్ అండ్ టింబర్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు బోకెన్ అందించి మర్యాద ప్రొఫైల్ని కలిశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వాటి సమస్య పరిష్కారం కోసం తాను సాయి శక్తుల కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు



## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

### చరిత్ర శ్రీ యూత్ 25 వసంతాల ఆత్మీయ కలయిక

**రామారెడ్డి ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలలంలోని చరిత్ర శ్రీ యూత్ ముదిరాజ్ కళ్యాణ మండపంలో జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల 1990–91 బ్యాచ్ విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం ఘనంగా నిర్వహించారు.1990 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అపూర్వ కలయికను నిర్వహించి పాఠశాలలో వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని వారి వారి కుటుంబాల పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజుల్లో గత స్మృతులను నెమరు చేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. వ్యక్తిగత జీవితాలను తోటి మిత్రులతో కష్టసుఖాలను అదేవిధంగా వారు సాధించిన విజయాలను ఇన్ని సంవత్సరాల మనోభావాలను ఒకరికొకరు నెమరేసుకున్నారు. తమ సహ విద్యార్థులు ఎవరైనా అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటే వారికి అందరూ కలిసికట్టుగా ఆర్థిక సహాయం అందిస్తామని, అలానే పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.25 సంవత్సరాల తర్వాత తమ విద్యార్థులను తోటి ఉపాధ్యాయులను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ. విద్యార్థులు సన్మానించడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## వినాయక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**బాన్సువాడ ప్రజా జ్యోతి ఏప్రిల్ 27.** బాన్సువాడ పట్టణంలో టీచర్స్ కాలనీ సిద్ధి వినాయక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం కాగడాల ర్యాలీ నిర్వహించారు కాశ్మీర్‌లో ఉగ్రదాడిలో చనిపోయిన టువంటి హిందువుల ఆత్మ శాంతి చేకూర్చాలని కొవ్వొత్తుల ర్యాలీ తో నిరసన తెలియజేశారు వాళ్ళ ఆత్మకు శాంతి చేకూర్చాలని టీచర్స్ కాలనీ నుండి అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరి రెండు నిమిషాలు మౌనం పాటించి వారి కి నివాళులు అర్పించారు భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మరియు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.



## అకాండ హరినామా సప్తాహ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ.చంద్రశేఖర్ మహారాజు గారి ప్రవచనం

**ప్రజాజ్యోతి పెద్ద కొడపగల్ ప్రతినిది ఏప్రిల్ 27.** పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని హనుమాన్ మందిరం వద్ద అఖండ హరినామ సప్తాహ కార్యక్రమంలో భాగంగా శ్రీశ్రీశ్రీ.చంద్రశేఖర్ మహారాజు గారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత ఉంటుందని దైవ నామస్మరణ చేస్తే భగవంతునికి ప్రీతి పాత్రులవుతారన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు భగవంతుని మార్గంలో నడవాలని, ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావనాలతో జీవన విధానంలో మార్పు వస్తుందని సూచించారు, ఈ ప్రవచన కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.